**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 21-08-2025 | సంపుటి : 11 | సంచిక : 196 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు

రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్

రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు




అమరావతి,ఆగస్ట్20: రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటర్‌ప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ– ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ–రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు– చేసినట్లు– ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ



ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

# ఎల్లుండి బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ప్రధాని పర్యటన



న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఎల్లుండి (ఆగస్టు 22) ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఉదయం 11 గంటలకు బీహార్‌లోని గయలో దాదాపు రూ.13,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత, గంగా నదిపై బీహార్‌లో ప్రధానమంత్రి–31లో 8.15 కి.మీ. పొడవైన ఆంటా – సిమారియా వంతెనను ప్రారంభిస్తారు. దీంతోపాటు, గంగా నదిపై రూ. 1,870 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన 1.86 కి.మీ. పొడవైన 6 లేన్ల వంతెన కూడా ఉంటుంది. ఇది పాట్నాలోని మోకామా – బెగుసరాయ్ లను డైరెక్ట్‌గా కలుపుతుంది.అంతేకాకుండా, ప్రధానమంత్రి మోదీ ఔఊ–31లోని దాదాపు రూ. 1,900 కోట్ల విలువైన నాలుగు లేన్ల భక్తియార్‌పూర్ నుండి మోకామా సెక్షన్‌ను ప్రారంభిస్తారు. ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయి. అటు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది.బీహార్‌లో విద్యుత్ రంగ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, ప్రధానమంత్రి దాదాపు రూ.6,880 కోట్ల విలువైన బక్సర్ థర్మల్ పవర్ ప్లాంట్ (660లీ1 ఓచి)ను ప్రారంభిస్తారు. ఇది విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారీగా పెంచుతుంది. ఇంధన భద్రతను మెరుగుపరుస్తుంది. అంతేకాక, ఈ ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీరుస్తుంది.మరో వైపు, ఆరోగ్య మౌలిక సదుపాయాలకు ఊతం ఇస్తూ, ప్రధాని మోదీ ముజఫర్‌పూర్‌లో హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ డ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. ఈ కేంద్రంలో అధునాతన ఆంకాలజీ ాఖఆ, ఎఖఆ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఆధునిక ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, 24 పడకల ఎఅజ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్), (హై డిపెండెన్సీ యూనిట్) ఉన్నాయి. ఈ అత్యాధునిక సౌకర్యం బీహార్, పొరుగు రాష్ట్రాలలోని రోగులకు అధునాతనమైన సరసమైన క్యాన్సర్ చికిత్సను అందిస్తుంది.

పశ్చిమ బెంగాల్ పర్యటన...ప్రధాని మోదీ సాయంత్రం 4:15 గంటలకు కోల్‌కతాలో కొత్తగా నిర్మించిన మెట్రో రైలు సేవలను కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం మోదీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

ప్రధాని మోదీ దీంతోపాటు పశ్చిమ బెంగాల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదే రోజు శ్రీకారం చుట్టబోతున్నారు. కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 13.61 కి.మీ.ల పొడవునా కొత్తగా నిర్మించిన మెట్రో నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఆయన జెస్సోర్ రోడ్ మెట్రో స్టేషన్‌ను సందర్శిస్తారు. అక్కడ జెస్సోర్ రోడ్ నుండి నోపారా–జై హింద్ బిమన్‌బందర్ మెట్రో సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారు.జెస్సోర్ రోడ్ మెట్రో స్టేషన్ నుండి జై హింద్ బిమన్‌బందర్ వరకు ప్రధాని మెట్రో రైలులో ప్రయాణిస్తారు. ఈ ప్రాంతంలో రోడ్డు మౌలిక సదుపాయాలకు ప్రధాన ప్రోత్సాహకంగా, ప్రధానమంత్రి మోదీ రూ.1,200 కోట్లకు పైగా విలువైన 7.2 కి.మీ పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్‌వేకు పునాదిరాయి వేస్తారు. ఇది హౌరా, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలు, కోల్‌కతా మధ్య కనెక్టివిటీని పెంచుతుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటక రంగానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

# పటిష్ఠంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు

సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్




అమరావతి,ఆగష్టు20: నూతన క్రిమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపి లకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ ఐ ఆర్లను ఇ–సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపి కి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్ఠం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల

# ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు.నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళు తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష 'ఇండియా' కూటమి ఇప్పటికే తమ అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష కూటమి ఎంపిక చేసింది.



# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం

ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం

ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్



అమరావతి,ఆగష్టు20: కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సవిూక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయ మన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న (మిగతా 8లో )

# కర్నూలులో తీవ్ర విషాదం.. ఈతకు వెళ్లి ఆరుగురు చిన్నారుల మృతి

కర్నూలు జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. ఈత సరదా ఆరుగురు చిన్నారుల ప్రాణం తీసింది. నీటి కుంటలోకి దిగిన ఆ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ఆస్పరి మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. చిగలి గ్రామానికి చెందిన ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ఊరి బయట ఉన్న కొండ ప్రాంతంలోని నీటి కుంట దగ్గరకు ఈత కొట్టడానికి వెళ్లారు.ఆ నీటి కుంట భారీ వర్షాల కారణంగా నీటితో నిండిపోయి ఉంది. లోతు గురించి ఆ పిల్లలు ఆలోచించలేదు. ఆరుగురు చిన్నారులు నీటిలోకి దూకారు. ఈ క్రమంలో నీటిలో మునిగిపోయారు. గట్టున ఉన్న విద్యార్థి వెంటనే ఊర్లోకి పరిగెత్తుకుంటూ వెళ్లాడు. గ్రామంలోని వారికి విషయం చెప్పాడు. గ్రామస్తులు పరుగు, పరుగున కుంట దగ్గరకు చేరుకున్నారు. అప్పటికే ఘోరం జరిగిపోయింది. నీటిలోకి దిగిన ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్తులు వారి మృతదేహాలను బయటకు తీశారు. ఆరుగురు చిన్నారుల మృతితో చిగలి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబుగ్భ్రాంతి:నీటికుంటలో మునిగి 5వ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు చనిపోవటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారుల మృతి వారి తల్లిదండ్రులకు తీరని కడుపుకోతను మిగిల్చిందని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.



# సంపాదకీయం

గురువారం 21-08-2025

## మన బలం..బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేకపోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వందిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందించవచ్చు. 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కృషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి. ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు. మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు. మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి.

# హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేలా ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్, ఆగస్టు 20, భారతదేశానికే నమూనాగా, అంతర్జాతీయ నగరాలతో పోటీ పడే స్థాయిలో "ఫ్యూచర్ సిటీ"ని నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నగరం హైదరాబాద్ దక్షిణ భాగంలో 765 చ.కీ.మీ. విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా భవిష్య నగర అభివృద్ధి సంస్థ ను ఏర్పాటు చేసింది, ఇది తెలంగాణ అర్బన్ ఏరియాస్ (డెవలప్‌మెంట్) యాక్ట్ - 1975 ప్రకారం పనిచేస్తుందిప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధికి అవతల ఏర్పడనున్న ఈ జోన్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. ఈ నగరంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నివాస సముదాయాల నుంచి నడిచే దూరంలోనే విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగం, వినోద సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో "ఫ్యూచర్ సిటీ" ప్రాథమిక మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చలు జరగగా, ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తుది ప్రణాళిక త్వరలోనే ప్రకటించనున్నారు. ఫ్యూచర్ సిటీకి ఔటర్ రింగ్ రోడ్ , శ్రీశైలం హైవే, నాగార్జున సాగర్ హైవేలు సరిహద్దులుగా ఉండనున్నాయి. ఇది రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకి సమీపంలో ఉన్న ప్రాంతం. ఇప్పటికే ఉన్న పారిశ్రామిక సంస్థల సమీపంలో విశాల భూమి లభ్యతతో, ఫ్యూచర్ సిటీ తెలంగాణ భవిష్యత్ ఆర్థిక శక్తికి కేంద్రంగా మారనుందని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ నగరంపై పడుతున్న ఒత్తిడిని తగ్గిస్తూ, స్మార్ట్ మౌలిక సదుపాయాలు కలిగిన, వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించే ప్రత్యామ్నాయంగా ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తారు. అభివృద్ధి బాధ్యతను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చేపట్టింది. మాస్టర్ ప్లానింగ్ కోసం అంతర్జాతీయ స్థాయి సంప్రదింపు సంస్థల సహకారం తీసుకుంటున్నారు. ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లో పర్యావరణ అనుకూలతలపై ప్రధాన దృష్టి సారించారు. వర్షపు నీటి నిర్వహణ కోసం పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేస్తారు. ఇవి నీటిని గ్రహించి వరదలను నివారించగలవు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పునర్వినియోగ నీటి వ్యవస్థలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని అమలు చేస్తారు. అధిక సామర్థ్యం గల విద్యుత్ సబ్ స్టేషన్లు, గ్రీన్ కారిడార్‌లు, పాకెట్ పార్కుల నెట్‌వర్క్‌తో నగరం హరిత వాతావరణాన్ని బలోపేతం చేస్తుంది. "వాక్ టు వర్క్" కాన్సెప్ట్‌కు అనుగుణంగా నివాస సముదాయాలను క్లస్టర్ పద్ధతిలో రూపొందిస్తారురిజర్వ్ అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న జల వనరులు, జంతు ప్రదర్శనశాలలు, ఎకో టూరిజం జోన్‌లను సంరక్షిస్తారు. పర్యాటక, వ్యాపార సందర్శనల అభివృద్ధి కోసం హోటళ్లు, రిసార్టులు అభివృద్ధి చేస్తారు. మునిసిపల్ వ్యర్థాల నిర్వహణకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఈ-వేస్ట్ డిస్పోజల్, కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుతో నగర శుభ్రత, ఆరోగ్యం మెరుగవుతుంది. ఫ్యూచర్ సిటీకి సంబంధించి ముఖ్యమైన జోన్‌లు:ఈ నగరంలో పలు రంగాలపై ప్రత్యేకమైన జోన్‌లు ఉంటాయి: అవి, కృత్రిమ మేధస్సు, జీవశాస్త్రాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి. ఎలక్ట్రిక్ వాహనాలు, పవర్ స్టోరేజ్. పర్యాటకం, వినోదం, సినిమా నిర్మాణం. ఆరోగ్యం, విజ్ఞాన మౌలిక సదుపాయాలుఫ్యూచర్ సిటీ ప్రత్యేకతలుభారతదేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీ, ఇది విద్యుత్, నీటి పునర్వినియోగం, హరిత వనాల కలయికతో అభివృద్ధి అవుతుంది. 'లివ్, లెర్న్, వర్క్, ప్లే' ఫ్రేమ్‌వర్క్‌తో నగరం రూపుదిద్దుకుంటుంది. నివాస ప్రాంతాలు, ఉద్యోగ కేంద్రాలు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాలు నడిచే దూరంలో అందుబాటులో ఉంటాయి. జాతీయ ప్రదర్శన ప్రాజెక్ట్‌గా దీనిని అభివృద్ధి చేస్తారు. ఇది భారత భవిష్యత్ నగరాల నమూనాగా మారనుంది. క్లస్టర్ ఆధారిత అభివృద్ధికు అనుగుణంగా పారిశ్రామిక, విద్యా, ఆరోగ్య, పర్యాటక జోన్‌లను ట్రాన్సిట్-ఓరియెంటెడ్ కారిడార్‌లు, లాజిస్టిక్స్ హబ్‌లు కలుపుతాయి. డిజిటల్ ఫస్ట్ ప్లానింగ్తో జీఐఎస్, రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు, బిల్డ్ నౌ వంటి వ్యవస్థల ద్వారా పారదర్శక సేవలు అందిస్తారు. గ్లోబల్ ఎలైన్‌మెంట్కు అనుగుణంగా జికా, వరల్డ్ బ్యాంక్, ఒఎఃఃః వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు ఉన్నాయి.

రహదారి అభివృద్ధి ప్లాన్

ఫ్యూచర్ సిటీకి మరింత అనుసంధానాన్ని కల్పించేందుకు కొత్త రహదారి ప్రణాళిక రూపొందించబడింది. మొత్తం పొడవు: 41.5 కి.మీ. కాగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ (నంబర్ 1) ? ఇది ఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాల ఇంటర్‌చేంజ్ (టాటా ఇంటర్‌చేంజ్) నుంచి, రీజనల్ రింగ్ రోడ్ వద్ద ఆమనగల్లు వరకు విస్తరించనుంది. ఫేజ్ 1లో రావిర్యాల నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కి.మీ., ఫేజ్ 2లో భాగంగా మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమనగల్లు వరకు 22.3 కి.మీ. వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు వేస్తారు. ఇది ఫ్యూచర్ సిటీ పరిధిలోని పారిశ్రామిక కారిడార్‌లను కలుపుతుంది. ఈ రోడ్ ద్వారా ాఊ-19, ఔఊ-765పై ట్రాఫిక్ తగ్గించడంతో పాటు, ఫ్యూచర్ సిటీకి ఆ రోడ్లతో వేగంగా చేరుకోవచ్చు.

# ఇప్పపువ్వు లడ్డూ ప్రత్యేకతలివే

అదిలాబాద్, ఆగస్టు 20 అదివాసీల పౌష్టికాహారం ఇప్పపువ్వు. ఇప్పపువ్వు ఎంతో బలాన్ని ఇస్తుంది. ఇప్పపూలతో ఎన్నో రకాల వంటకాలు తయారు చేస్తారు. మారుమూల ప్రాంతాల్లో ఇప్పపూలతో సారాను సైతం తయారు చేస్తుంటారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల్లో నెలకొన్న రక్త హీనత సమస్యను సైతం ఇప్పపువ్వు లడ్డుతో దూరం చేసేందుకు ఆదివాసీ మహిళలు ఇప్ప పువ్వు లడ్డూ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఇప్ప పువ్వు లడ్డూలను అంగన్వాడి కేంద్రాలకు, ఇతరులకు విక్రయిస్తూ స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఆదివాసీల్లో నెలకొన్న రక్త హీనతను దూరం చేస్తూ, ఇప్పపువ్వు లడ్డూల ద్వారా స్వయం ఉపాధి పొందుతూ అందరికీ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ ఆదివాసీ మహిళలు. ఈ ఆదివాసీ మహిళల స్వయం కృషి సేవలని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీం బాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసి మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధినీ పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్ప పువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఈ ఇప్ప పువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. లడ్డు కేంద్రానికి తీసుకువచ్చిన ఈ ఇప్ప పువ్వులను ఆరబెట్టి ముందుగా నూనెలో వేయించి తీసి గ్రాండర్ లో మెత్తగా పొడి చేస్తారు. అనంతరం ఈ ఇప్పపువ్వు చూర్ణాన్ని, కొంత వేరుశనగ పల్లిలు, యాలకులు, బాదం, కాజులను కలిపి చూర్ణం చేసి బెల్లం పానకంలో కలిపి లడ్డులను తయారు చేస్తున్నారు. అనంతరం ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. రూ.400 కీలో లడ్డు విక్రిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. 12 మంది మహిళా సభ్యులు కలిసి ఈ లడ్డు కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీం భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి ఈ లడ్డు కేంద్రాన్ని ముందుండి నడిపిస్తున్నారు. లడ్డు కేంద్రాన్ని నడిపిస్తూ ఈ ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఉట్నూర్ కు చెందిన ఈ ఆదివాసీ మహిళలు ఇప్ప పువ్వు లడ్డు కేంద్రాన్ని నడిపిస్తు, స్వయం ఉపాధిని పొందుతు, ఆదివాసి మహిళలలో నెలకొన్న రక్త హీనత సమస్యని దూరం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్మెంట్ .. ఇక్రిశాట్ మరియు జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓ లు అవార్డులను అందజేశారు. ఇలాగే ఈ లడ్డు కేంద్రం మరింత అందరికీ ఆదర్శంగా నిలవాలని అభినందించారు. ఇప్పపువ్వు లడ్డు కేంద్రంలో ప్రస్తుతం ఆర్డర్ల క్రమంలోనే లడ్డూల విక్రయం కొనసాగుతుందని ఇప్పటివరకు అంగన్వాడి కేంద్రాలకు రక్తహీనత సమస్యలపై పలువురు లడ్డులను తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వం మరింతగా ఈ లడ్డు కేంద్రాలను వ్యాపింపజేసేలా రక్తహీనత సమస్యను దూరం చేసే దిశగా ఆశ్రమ పాఠశాలలోనూ, గురుకుల పాఠశాలలోను ఈ ఇప్ప పువ్వు లడ్డులను పంపిణీ చేసే దిశగా కృషి చేయాలని, దీంతో ఆదివాసి మహిళలకూ మరింతగా ఉపాధి పెరగడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని సైతం కాపాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనీ విద్యార్థినిలు, మహిళలలో నెలకొన్న రక్తహీనత సమస్యను దూరం చేయవచ్చని ఆదివాసీ మహిళలు కోరుతున్నారు.

## మిస్ ఫైర్ అవుతున్న మర్వాడి గో బ్యాక్...

హైదరాబాద్, ఆగస్టు 20, ఒకప్పుడు ఉద్యమాలు ప్రజల చైతన్యంతో జరిగేవి. ప్రజలు మూకుమ్మడిగా వీధుల్లోకి వచ్చేవారు. నినాదాలు చేసే వారు. నిరసనలు చేపట్టేవారు. తమ సమస్యను పరిష్కరించుకునేవారు. ఇలాంటి ఉద్యమాలే ప్రపంచ చరిత్ర గతిని.. భారతదేశ గతిని మార్చేశాయి. నేటి కాలంలో ఉద్యమాలు మొత్తం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నాయి. అంతటి అమెరికాలో కూడా ఇటీవల కాలంలో ట్రంప్ వ్యతిరేక ఉద్యమాలు సోషల్ మీడియా వేదిక ద్వారానే పుట్టడం విశేషం. ఇవి మాత్రమే కాదు చాలా ఉద్యమాలు సోషల్ మీడియా వేదికగానే జరుగుతున్నాయి.. ఈ ఉద్యమాలు సహించని వారు టూల్ కిట్ అంటూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ.. ఉద్యమాలు చేసే వారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా రకరకాల రూపాలలో ఉద్యమాలు చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం జరుగుతోంది. ఏకంగా అమనగల్లు అనే ప్రాంతంలో బంద్ కు పిలుపు కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడంతో ఈ బంద్ ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఈ సమస్య మూలాలను ఒకసారి పరిశీలిస్తే.. నేటికీ గ్రామాల్లో కోమట్లు, స్వర్ణకారులు, ఇతర కులవృత్తుల వారు వారి వారి వ్యాపారాలు చేస్తున్నారు. మన తెలంగాణలోకి మార్వాడీలు ఎప్పటినుంచో వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నారు. మొదటి నుంచి కూడా స్థానికుల వ్యాపారాలలో మార్వాడీలు వేలు పెట్టకూడదని నిబంధన ఉన్నది. అయితే అమనగల్లు ప్రాంతంలో మార్వాడీలు ఈ నిబంధన అతిక్రమించారు. దీంతో స్థానిక వ్యాపారులలో ఆగ్రహం కలిగింది.. దీంతో వారు మార్వాడీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇందులోకి కొన్ని శక్తులు ప్రవేశించాయి. అది కాస్త రాజకీయ రంగు పులుముకుంది. ఇది కాస్త తెలంగాణలో అశాంతిని, అభద్రతను కలగజేస్తుందని ఇంటలిజెన్స్ ద్వారా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. అమనగల్లు ప్రాంతంలో ఉన్న స్థానిక వ్యాపారులు, మార్వాడీలతో సమావేశం నిర్వహించింది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించింది. తద్వారా సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య ఇక్కడితోనే ఆగి పోయేది కాదని.. ఇంకా చాలా దూరం వెళుతుందని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను ముగిసిపోయింది అనుకోవద్దని.. దీని మూలాలను కనుగొని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.. సమస్య ప్రస్తుతం తాత్కాలికంగా పరిష్కారం మాత్రమే అయిందని.. ఇంకా అనేక రకాల రూపాలలో ఈ సమస్య తెలంగాణ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ లో పెరగనున్న రిజిస్ట్రేషన్ ధరలు

హైదరాబాద్, ఆగస్టు 20, తెలంగాణలో త్వరలోనే భూముల విలువ పెరగనుంది. భూముల ధర సవరించడంలో భాగంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తుది కసరత్తు చేస్తోంది. ఇటీవల జరిగిన రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి భూముల రిజిస్ట్రేషన్ ధర పెంపునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో భూముల విలువను సవరించే ప్రక్రియ దాదాపు మొదలైంది. ఈ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలుపుతారు. మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో కొత్త విలువను అమల్లోకి తెస్తారని సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఒక సంవత్సరం విరామం తర్వాత, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ లో చిఖ ఆస్తి రిజిస్ట్రేషన్ విలువల పునఃసమీక్షను ప్రారంభించింది. ఈ కొత్త రేట్లు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల అధికారిక రిజిస్ట్రేషన్ విలువ పెరగడంతో పాటు ప్రస్తుత మార్కెట్ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాని తగ్గించడమే రేవంత్ సర్కార్ లక్ష్యం. ఔటర్ రింగ్ రోడ్ (ాఖీఖీ) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు సుమారు 60 శాతం నుంచి 70 శాతం ఆదాయాన్ని అందిస్తోంది. 2021లో చివరిసారిగా రిజిస్ట్రేషన్ రేట్లు పెంచినప్పటికీ కోకాపేట్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రముఖ ప్రాంతాలలో ఉన్న ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. ఈ వ్యత్యాసంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గడంతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకునే వారు, అమ్మేవారు తక్కవ ధరలు చూపిస్తున్నారు. భూముల ధరల పునఃసమీక్షలో తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా ?2,000 కోట్ల నుంచి ?2,500 కోట్ల వరకు ఆదాయం తెస్తుందని అంచనా వేశారు. ఈ పెంపు అవసరమని, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో అసలు రేట్లతో బిజినెస్ జరుగుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. గత మూడేళ్లుగా ఐటీ, ఫైనాన్షియల్ సేవలకు డిమాండ్ పెరిగిన కారణంగా ఇళ్ల ధరలు వేగంగా పెరిగాయి. ఈ పునఃసమీక్ష భూముల రిజిస్ట్రేషన్లలో పారదర్శకత తీసుకొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ముందుగా డెవలపర్లు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన స్టేక్‌హోల్డర్లు వ్యతిరేకత వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వలన రియల్ ఎస్టేట్ డిమాండ్ తగ్గిపోతుందని ప్రభుత్వానికి తెలిపారు. కొనుగోలుదారులు అధిక ధరల వలన ఇళ్లు కొనరని కాంట్రాక్టర్లు, బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా భూముల ధర పెరుగుదల తాత్కాలిక ప్రభావం చూపుతుందని.. పెట్టుబడులు పెరిగి రియల్ ఎస్టేట్ కు మళ్లీ బూమ్ వస్తుందని అధికారులు దీమా వ్యక్తం చేశారు. కొత్త రేట్లకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తైన వెంటనే పెరిగిన భూముల ధర అమలు చేస్తారని అంచనా. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ మార్పు లావాదేవీల సంఖ్యపై ప్రభావం చూపినా, దీర్ఘకాలంలో మార్కెట్ రేట్లు, ప్రభుత్వ రికార్డుల మధ్య వ్యత్యాసాని తగ్గిస్తుంది. దేశంలో ముఖ్యమైన రియల్ ఎస్టేట్ బూమ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. నివాస, వాణిజ్య రంగాల్లో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. అయితే ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించడంతో పాటు మార్కెట్లో భూమి ధరలు, రిజిస్ట్రేషన్ భూమి ధరల్లో

# బెంగళూరులో ఆపిల్ భారీ ప్రాజెక్ట్...

బెంగళూరు, ఆగస్టు 20, ఆపిల్, ప్రపంచంలోని అతిపెద్ద టెక్ దిగ్గజాల్లో ఒకటి, భారతదేశంలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. తాజాగా భారత మార్కెట్‌ను మరింత సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. భారీగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. బెంగళూరులో 2.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కార్యాలయ స్థలాన్ని పదేళ్ల లీజు ఒప్పందంతో సొంతం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ విలేవే రూ.1,000 కోట్లకు పైగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యాలయం తొమ్మిది అంతస్తుల్లో విస్తరించి ఉండి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను కలిగి ఉంది. నెలకు రూ.6 కోట్ల రెంట్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద కార్యాలయ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ లీజు ఒప్పందం ఆపిల్ భారత్‌పై దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తుంది. 2.7 లక్షల చదరపు అడుగుల స్థలం కోసం రూ. 1,000 కోట్ల విలువైన పదేళ్ల ఒప్పందం అనేది ఒక సాధారణ రియల్ ఎస్టేట్ ఒప్పందం కాదు. నెలవారీ రూ. 6 కోట్ల రెంట్, సంవత్సరానికి నిర్దిష్ట శాతం పెరుగుదలతో, ఈ ఒప్పందం ఆర్థిక దృష్ట్యా భారీగా ఉందని చెప్పవచ్చు. ఈ కొత్త కార్యాలయం ఆపిల్ యొక్క ఇంజనీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డీ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాలకు స్థలం కల్పిస్తుంది. బెంగళూరు, భారతదేశ టెక్ రాజధానిగా పిలవబడే నగరం, దాని నైపుణ్యం కలిగిన టెక్ ప్రొఫెషనల్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం వల్ల ఆపిల్ ఈ నగరాన్ని ఎంచుకుంది. ఈ కార్యాలయం ఆపిల్ ఉత్పత్తుల అభివృద్ధి, ముఖ్యంగా ఐఫోన్, ఇతర టెక్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది. ఇది స్థానిక ఉద్యోగులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, దీనివల్ల బెంగళూరు, భారతదేశంలోని టెక్ రంగం మరింత బలోపేతమవుతుంది. ఆపిల్ ఇప్పటికే భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా, ఆపిల్ తన ఉత్పాదన, ఎగుమతి సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని తయారీ కేంద్రాల నుంచి ఐఫోన్‌లను ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేయడం ద్వారా, ఆపిల్ భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తోంది. ఈ కార్యాలయం ద్వారా స్థానిక ఉత్పాదన, ఆవిష్కరణలు, ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. ఈ ఒప్పందం బెంగళూరు రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు మాత్రమే కాక, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఒక వరంగా ఉంటుంది. కొత్త కార్యాలయం వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, ముఖ్యంగా టెక్, ఇంజనీరింగ్, ఆర్అండ్‌డీ రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతకు. ఇది స్థానిక వ్యాపారాలకు, సర్వీస్ ప్రొవైడర్లకు, సప్లై చైన్‌లకు కూడా పరోక్షంగా లాభం చేకూరుస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి మరింత ఊతం ఇస్తుంది.

# తన ఇంటి పేరునే టైగర్ గా మార్చుకున్న గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తన ఇంటి పేరునే టైగర్ గా మార్చుకున్న గొప్ప ప్రజానాయకుడు ఆలె నరేంద్ర ..ఆయన 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా పదిహేడేళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969-1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర

**-నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర జయంతి**

2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరపున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్థనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసనసభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు. 1999లో భారతీయ జనతా పార్టీ తరపున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని పొందారు. నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న పరమపదించా=

# పావురం అరెస్ట్ రేవంత్ కు పెరిగిన పట్టు...

నిజామాబాద్, ఆగస్టు 20, నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలం భవానిపేట గ్రామంలో ఒక అనుమానాస్పద పావురం కలకలం సృష్టించింది. ఒక మైనర్ బాలుడు ఈ పావురాన్ని కనుగొన్నాడు. పావురం కాలికి ఒక కోడ్ రింగ్, రెక్కలపై కోడ్ లెటర్స్ ఉన్నాయి, ఇవి సాధారణ పావురాలకు భిన్నంగా ఉండటంతో గ్రామస్తులకు అనుమానం కలిగింది. పావురం గూఢచారి కార్యకలాపాలకు సంబంధించినది కావచ్చని అనుమానించిన గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు పావురాన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పావురంపై ఉన్న కోడ్ రింగ్ , లెటర్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పావురం రెక్కలపై కోడ్ లెటర్స్ మరియు కాలికి ఉన్న రింగ్ గూఢచర్యానికి సంబంధించినవి కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి పావురాలను గతంలో కొన్ని దేశాలు గూఢచార సమాచార సేకరణకు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి. పోలీసులు పావురంపై ఉన్న కోడ్ లెటర్స్ ఏ భాషకు సంబంధించినవో, అవి ఏదైనా సందేశాన్ని కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఈ కోడ్ రింగ్ ఒక ట్రాకింగ్ డివైస్ లేదా గుర్తింపు ట్యాగ్ కావచ్చని కూడా భావిస్తున్నారు. పావురం ఎక్కడ నుండి వచ్చింది, దాని ఉద్దేశం ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికి పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే, ఈ పావురం స్థానికంగా ఉన్న ఏదైనా పక్షి సంరక్షణ కేంద్రం లేదా పరిశోధన సంస్థకు సంబంధించినదా అని కూడా ఆరా తీస్తున్నారు. పావురంపై ఉన్న కోడ్‌లను డీకోడ్ చేయడానికి లేదా దాని మూలాన్ని గుర్తించడానికి సైబర్ నిపుణులు లేదా గూఢచర్య నిపుణుల సహాయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో భారతదేశంలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో, ఇలాంటి అనుమానాస్పద పావురాలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2020లో పంజాబ్‌లో ఒక పావురం పాకిస్తాన్ నుండి గూఢచారిగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. కానీ తర్వాత అది సాధారణ పావురమని తేలింది. అయితే ఇది పందేపు పావురం కూడా కావొచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో పావురాల పందేలు చాలా ఫేమస్. వీటిపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. ప్రొఫెషనల్ గా పావురాలను పెంచి పందేల కోసం ట్రైనింగ్ ఇస్తూంటారు. వారు తమ పావురాల గమన్నాన్ని గుర్తించడానికి డివైస్ లు కూడా వాడుతున్నారు. బహుశా ఆ పావురమే బోధనలో చిక్కి ఉంటుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. బోధన్‌లోని భవానిపేటలో కనుగొన్న ఈ పావురం స్థానికంగా గూఢచారి అనుమానాలను రేకెత్తించినప్పటికీ, దీని నిజమైన ఉద్దేశం గురించి ఇంకా స్పష్టత లేదు. పోలీసుల దర్యాప్తు ఈ సంఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసే అవకాశం ఉంది.

**వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి ఎంపికలో కీలకం**

హైదరాబాద్, ఆగస్టు 20, ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనతో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ వ్యక్తి అయిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రంగంలోకి దిగడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. కాంగ్రెస్‌లో తన మాటకు విలువ లేదని ప్రతిపక్షాలు తరచూ విమర్శలు చేసినా.. ఇండియా కూటమి అభ్యర్థిని ప్రతిపాదించి ఆమోదం తెచ్చుకోవడం ద్వారా రేవంత్ తన ప్రభావాన్ని చాటుకున్నాడు. ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ఖరారు చేసింది. ఇది లాంఛనమేనని భావించిన సమయంలో ఇండియా కూటమి నుంచి తెలంగాణ అభ్యర్థి బరిలోకి రావడం పోరును రసవత్తరంగా మార్చింది. మొదట్లో డీఎంకే రాజ్యసభ సభ్యుడు తిరుచ్చి రవిని ఇండియా కూటమి పరిగణనలోకి తీసుకుందనే వార్తలు వచ్చినా, చివరికి రాజకీయ అనుబంధాలు లేని న్యాయవేత్త జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం నిజమైన ట్విస్ట్‌గా మారింది. 2007 నుండి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి, గోవా లోకాయుక్త తొలి చైర్మన్‌గా కూడా సేవలందించారు. ప్రస్తుతం హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ మధ్యవర్తిత్వ కేంద్రం శాశ్వత ట్రస్టీగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారం ఆయన స్వగ్రామం. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్యను అభ్యసించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. ప్రభుత్వ న్యాయవాదిగా, హైకోర్టు న్యాయమూర్తిగా, అనంతరం సుప్రీంకోర్టు జడ్జిగా తన ప్రతిభను చాటుకున్నారు. రాజ్యాంగ సమస్యలపై సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పులు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. నల్లధనం కేసులపై ఆయన తీర్పులు దుమారం రేపాయి. ఛత్తీస్‌ఘడ్‌లో ట్రైబల్స్ తో ఏర్పాటైన సల్వాజుడుం దళాలపై ఆయన ఘాటైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మానవ హక్కుల కోసం తన స్వరాన్ని వినిపిస్తూ, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు తప్పనిసరిగా పోటీగా మారింది. రెండు కూటములు దక్షిణాది అభ్యర్థులను ఎంపిక చేయడం గమనార్హం. బిజెపి అభ్యర్థి రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి మధ్య జరిగే ఈ పోరును కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ "మానవ హక్కుల నేత లబ బిజెపి" అని వ్యాఖ్యానించారు. గెలుపు ఓటమి ఏదైనా, ఇండియా కూటమి కనీసం పోరును లాంఛనమయంగా వదిలిపెట్టే పరిస్థితి లేదని ఈ నిర్ణయంతో స్పష్టమైంది. ఇప్పుడు వైసీపీ ఏ వైపు నిలబడుతుందన్నది కీలకం. బిజెపి వైపు మొగ్గు చూపుతుందా లేక తెలుగు తేజం సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు ఇస్తుందా అనేది రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనుంది.

# యూరియా కోసం పడిగాపులు

నల్గొండ, ఆగస్టు 20, తెలంగాణలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా నిలుచున్నా యూరియా బస్తా దొరకడం కూడా గగనంగా మారింది. గత కొద్ది రోజులుగా సహకార సంఘాల కార్యాలయాల్లో గంటల తరబడి వేచి చేసినా దొరకడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. రేయింబవళ్లూ అక్కడే ఉన్నప్పటికీ చివరకు యూరియా లేదన్న సమాధానంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. చెప్పులు క్యూలైన్ లో పెట్టి మరీ ఎదురు చూపులు చూస్తున్నారు. భారీ వర్షంలోనూ క్యూ లైన్ లో ఉండి ఎదురు చూస్తున్నారు. అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన యూరియాను విడుదల చేయాలని పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నేడు ఆందోళనకు దిగారు. . రీజన్ ఇదేనా? బస్తా కూడా దొరకక... తెలంగాణకు కేటాయించిన యూరియాను బీజేపీ పాలిత ప్రాంతాలకు పంపుతున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఎంపీలు ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా, వర్షాలు సమృద్ధిగా పడుతున్నప్పటికీ యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంది. గంటల తరబడి క్యూ లో నిల్చున్నప్పటికీ తమ వంత వచ్చేసరికి బస్తా అయినా దొరకకపోతుందా? అన్న ఆశతో అన్నదాతలు పనులు మానుకుని సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చివరకు ఒక్కొక్కరికి ఒక్క బస్తా ఇస్తుండటంతో అది సరిపోదని కూడా మరికొందరు వాపోతున్నారు. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు నాట్లు వేసి ఇన్ని రోజులవుతున్నా... రైతులు వరి నాట్లు వేసి నెలన్నర దాటుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన చెంతున్నారు. రేపు రా, మాపురా అంటూ తమను తిప్పుకుంటున్నారే తప్పించి యూరియా బస్తాలు

# రంగంలోకి విద్యుత్ శాఖ

హైదరాబాద్, ఆగస్టు 20, పండగపూట హైదరాబాద్ మహా నగరంలోని జీహెచ్ఎంసీ పరిధిలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కేవలం 2 రోజుల్లోనే కరెంట్ షాక్‌తో ఏకంగా 8 మంది మృత్యువాత పడ్డారు. మరొకరు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. కృష్ణాష్టమి రోజున అంటే ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం కార్యక్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడంతో రామంతాపూర్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఇక మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ధోని (21), వికాస్ (20) మరణించారు. 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు తీసుకొని వెళ్తుండగా కరెంట్ వైర్లు తగిలాయి. వాటిని కర్రతో పక్కకు లేపుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్ చరణ్ అనే వ్యక్తి కందపడి పోయాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారుల్లో చలనం వచ్చినట్లు కనిపిస్తుంది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ల వద్దని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు. ఇలా ఉప్పల్, రామాంతాపూర్, చిలకానగర్‌లలో విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై ఊంఎ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణాంహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ అంతరాయం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే ఉద్యోగులు, ఆన్‌లైన్ విద్యార్థులు, డిజిటల్ సేవలను ఉపయోగించుకునే సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి.

# ఉన్నపళంగా సిటీలో కేబుల్ వైర్లు కట్ చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి ...

**కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్**




హైదరాబాద్ ఆగస్టు 20, రామంతాపూర్ ఘటనలో కేబుల్ ఆపరేటర్లని అనవసరంగా బద్నాం చేస్తున్నారని కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్ నేతలు అన్నారు. రామంతపూర్ లో జరిగిన ఘటనకు కేబుల్ ఆపరేటర్లు గా మేము సానుభూతి తెలియజేస్తున్నాం. కేబుల్ కట్ చేయడం వల్ల లక్షల మంది యూజర్స్ కి అంతరాయం జరిగింది. 80% కేబుల్స్ కట్ చేయడం వల్ల లక్షల రూపాయల నష్టం ఉంటుంది. కేబుల్ వైర్లు కట్ చేయడం వల్ల లక్ష మందికి పైగా ఉద్యోగులు నష్టపోతాం. బమ్మల్ని అడిగి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేది. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలనిఅన్నారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహంలో నిద్ర చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆసిఫాబాద్,అది దట్టమైన అడవి. సెన్సిటివ్ జోన్. సెల్ ఫోన్ సిగ్నల్ కూడా ఉండవు. ఎటు చూసినా అడవే. అలాంటి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిద్ర చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని వసతి గృహంలో మంత్రి జూపల్లి కృష్ణారావు నిద్ర చేశారు. అధికారులు వద్దని వారించినా ససేమిరా అన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని, సౌకర్యాల కల్పన కోసం అక్కడే బస చేశారు ఉమ్మడి జిల్లా చరిత్రలో మారుమూల ప్రాంతంలోని విద్యార్థుల వసతిగృహంలో ఓ మంత్రి రాత్రి బస చేయడం ఇదే మొదటిసారి.



# ఖజానాకు భారంగా తాయిలాలు

విజయవాడ, ఆగస్టు 20, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడంకోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా 70 వేల కోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శ గా ఉండేది. అమ్మ ఒడి, నాడు –నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహన దారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025–26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకా మాటఎలాఉన్నాఏపీప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం,రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

## సిక్కోలులో భయపెడుతున్న కుక్కలు

శ్రీకాకుళం, ఆగస్టు 20, కిందటి నెల 14న జిల్లాలోని లావేరు మండలం మురపాక గ్రామంలో కుక్క కరవడంతో బొడ్డ అజయ్ అనే 24 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. అజయ్ మృతి చెందిన రోజుకి సరిగ్గా రెండు నెలల ముందు ఊరులో అతనికి కుక్క కరిచింది. అయితే కుక్క కాటును లైట్ తీసుకున్న యువకుడు యాంటి రాబీస్ వ్యాక్సిన్ వేయించుకోకుండా నిర్లక్ష్యం చేశాడు. దీంతో కిందటి నెల 14న ఇంటి వద్ద అజయ్ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు యువకుడిని వెంటనే శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు అజయ్. అయితే అజయ్ మృతి చెందిన 34 రోజులకు అనగా సోమవారం మధ్యాహ్నం బూర్జ మండలం తోటవాడకు చెందిన దనాన అప్పమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలు కుక్క కాటుకు మృతి చెందింది.కిందటి నెల 27న ఒకేరోజు తోటవాడకు చెందిన అప్పమ్మతో పాటు అదే మండలంకి చెందిన అయ్యవారిపేట, అన్నంపేట కొల్లివలస, కంట్లాం గ్రామాలలో 15మందిని, రెండు ఎద్దులను పిచ్చి కుక్క కరిచింది. ఒక్క ఉదుటున అప్పమ్మపైకి ఎగిరి కన్ను పక్క భాగం అంతటిని నోటితో పట్టి పీకేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని శ్రీకాకుళం హాస్పిటల్కు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మళ్లీ అక్కడి నుంచి విశాఖపట్నంలోని హాస్పిటల్కు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయితే ఇటీవలే ఇంటికొచ్చిన ఒక్కుటుంబ టైముకి మందులు వేసుకుంటుండగా ఆదివారం అడెన్గా ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది. దీంతో శ్రీకాకుళం ఉఉఊ కి తరలించారు కుటుంబసభ్యులు. దీంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అప్పమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది.కిందటి నెల అప్పమ్మను కరిచిన పిచ్చి కుక్కే.. రెండు ఎద్దులను కూడా కరిచింది. దీంతో కొద్ది రోజులకి ఆ ఎద్దులు కూడా చనిపోయాయి. అలా మట్లాడిన మరుసటి రోజే అప్పమ్మ మృతి చెందింది. అప్పమ్మ మృతితో మిగిలిన కుక్కకాటు బాధితులు తమ ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్నారు. 2023 ఏప్రిల్లో జి.సిగడాం మండలం మెట్టవలసలో 18 నెలల చిన్నారిని కుక్క నోటితో కరుచుకొని సమీప తోటల్లోకి తీసుకువెళ్లి తీవ్రంగా గాయపరిచింది. తరవాత తల్లిదండ్రులు చిన్నారిని రాజాం ప్రభుత్వ హాస్పిటలకు తరలించినప్పటికీ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఇలా కుక్కలు కరిచి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వాసులు కుక్కను చూస్తే చాలు బెంబేలెత్తి పోతున్నారు

## బీజేపీ వైపే.. మొగ్గు...

గుంటూరు, ఆగస్టు 20,వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉంటుంటారు. మరోకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్ పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు. తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. రాహుల్ పై విమర్శలు జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది.

## భారీగా తగ్గనున్న మద్యం షాపుల లైసెన్సులు

విజయవాడ, ఆగస్టు 20, కొత్త బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులు, దరఖాస్తు రుసుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా తగ్గించింది. లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించేందుకు సైతం అవకాశం కల్పించింది. ఈ మార్పుల వల్ల ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటారు. లైసెన్స్ ఫీజు, అప్లికేషన్ ఫీజుల తగ్గింపు వివరాలను ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మంగళవారం ప్రకటించారు. తాజాగా జీవో ప్రకారం ఏపీలో మొత్తం 840 బార్లకు లైసెన్సులు జారీ చేస్తారు. 10 శాతం బార్లను గీతకులాలకు కేటాయించడంతో పాటు లైసెన్స్ ఫీజులో వారికి 650 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కడపలో బార్ లైసెన్స్ ఫీజు రూ.1.97 కోట్లు వసూలు చేయగా, అనంతపురంలో రూ.1.79 కోట్లు, తిరుపతిలో రూ.1.72 కోట్లు, ఒంగోలులో రూ.1.40 కోట్లు ఉండేది. ఏపీలో కొత్త బార్ పాలసీ విధానం ద్వారా ప్రస్తుతం ఈ నగరాల్లో ఫీజు రూ.55 లక్షలకు తగ్గించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు పట్టణంలో ఫీజు రూ.71 లక్షల నుంచి రూ.35 లక్షలకు తగ్గించారు. ప్రభుత్వం జనాభా ఆధారంగా బార్ లైసెన్స్ ఫీజును ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. 50 వేల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో ఫీజు రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న పట్టణాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల్లో రూ.75 లక్షలుగా నిర్ణయించారు. ఈ రేట్లు రిటైల్ 04 దుకాణాలతో పోలిస్తే సుమారుగా 26 శాతం నుండి 48% వరకు తక్కువ అని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.దరఖాస్తు రుసుములో సైతం ఏపీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా దరఖాస్తు రుసుము రూ.5 లక్షలుగా నిర్ణయించారు. గత పాలసీలో, రాష్ట్రంలోని 90 శాతం పట్టణ స్థానిక సంస్థల్లో బార్లకు రూ.5 లక్షలకుపైగా అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చేది. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లోని 362 బార్లకు రూ.10 లక్షల చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేది. చీరాల, బాపట్ల, ఒంగోలు, మదనపల్లె వంటి మున్సిపాలిటీల్లోని 399 బార్లకు రూ.7.5 లక్షలుగా రుసుము ఇప్పుడు రూ.5 లక్షలుగా నిర్ణయించినట్లు కమిషనర్ వివరించారు.కొత్త బార్ పాలసీ ప్రకారం, బార్ లైసెన్సులు ఇకపై బహిరంగ లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని కమిషనర్ నిశాంత్కుమార్ తెలిపారు. పూర్తిగా పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ విధానం ద్వారా అన్ని బార్ లైసెన్సులను కేటాయిస్తారు. ప్రతి బార్కు కనీసం 4 చెల్లుబాటు అయ్యే దరఖాస్తు ఫారాలు ఉండాలని, తద్వారా పోటీ పెరగడంతో పాటు అడ్డదారుల దరఖాస్తులు తగ్గుతాయని సర్కార్ భావిస్తోంది. తెలంగాణలో బార్ల కేటాయింపులో ఒక్కో బార్కు 131 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల ఏపీలో రిటైల్ షాప్ల కేటాయింపులో ఒక్క మద్యం దుకాణానికి సగటున 26 అప్లికేషన్లు

## ట్రూత్ బాంబ్ పేరిట వైసీపీ

### అచ్చెన్నాయుడి లెక్కలు తీస్తున్న ప్రతిపక్షం

శ్రీకాకుళం, ఆగస్టు 20, ఒకప్పుడు రాజకీయ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకునేవారు. ఏవైనా అవినీతి అక్రమాలు బయటపడితే వాటిని సాక్ష్యాలతో వెల్లడించేవారు. ఇప్పుడు సోషల్ మీడియా రోజులు కాబట్టి.. రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ద్వారానే తమ ప్రత్యర్థుల అవినీతి అక్రమాలను బయటపెడుతున్నాయి. ఏపీలో టిడిపి, వైసిపి మధ్య సోషల్ యుద్ధం ఒక స్థాయిలో జరుగుతోంది. ఇటీవల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉ దంతాన్ని ట్రూత్ బాంబు రూపంలో బయటపెట్టిన వైసీపీ సోషల్ మీడియా.. ఇప్పుడు మంత్రి అచ్చె న్నాయుడు విషయంలోనూ ఓ సంచలన నిజాలను బయటపెట్టింది.అచ్చె న్నాయుడు కూటమి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారు.. అయితే ఆయన అవినీతి వ్యవహారాలకు పాల్పడుతున్నారని.. ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ జనరల్ మేనేజర్ రాజమోహన్ పై కక్ష కట్టారని వైసీపీ ఆరోపిస్తోంది. వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం చేయాలని మంత్రిపేసి నుంచి రాజమోహన్ కు తీవ్ర స్థాయిలో ఒత్తిడి వచ్చిందని వైసిపి సోషల్ మీడియా విభాగం తన పోస్ట్ లో పేర్కొంది. అవినీతికి సహకరించబోనని రాజమోహన్ చెప్పడంతో ఆయనను నెల్లూరుకు బదిలీ చేయించారని వైసిపి ఆరోపించింది. రాజమోహన్ స్థానంలో జనరల్ మేనేజర్ పోస్టుకు ఏమాత్రం అర్హతలేని జూనియర్ అధికారిని.. పెండింగ్ కేసులు ఉన్న వ్యక్తిని నియమించుకున్నట్లు వైసిపి పేర్కొంది. ఈ నేపథ్యంలో తనకు సెలవు పై వెళ్లడం తప్ప మరో మార్గం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి రాజమోహన్ లేఖ రాసినట్టు వైసిపి పేర్కొంది.ప్రభుత్వ పెద్దల అడ్డగోలు దోపిడీకి సహకరించని అధికారులను బదిలీల పేరుతో వేధిస్తారు అంటూ వైసీపీ ఆరోపించడం మొదలుపెట్టింది. "ఇదేనా మీ మంచి ప్రభుత్వం.. ఇదేనా మీరు చేస్తున్న మంచి?" అంటూ వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రశ్నించింది.. దీనిపై టిడిపి ఎలాంటి కౌంటర్ ఇస్తుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు వైసీపీ బయటపెట్టిన ఈ విషయాలకు టిడిపి అనుకూల నెటిజన్లు గట్టిగా స్పందిస్తున్నారు. "మీ హయాంలో అవినీతి అనేది తారాస్థాయికి చేరింది. మీరు కూడా ఇప్పుడు నీతులు మాట్లాడటం ఏంటని" టిడిపి అనుకూల నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

## శ్రీకాకుళం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన

శ్రీకాకుళం ,దేశానికి ఎంతో గర్వకారణంగా శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన గాంధీ స్మృతి వనం నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం తొలిసారిగా నగరంలో ఉన్న గాంధీ మందిరాన్ని సందర్శించి.. అక్కడ చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకాకుళం గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్తల స్మృతి వనాన్ని ఒక అపురూపవనంగా వర్ణించారు. ముందుగా బాపూజీకి పూలమాలవేసి రఘుపతి రాఘవ రాజారామ్ కీర్తన గాంధీ మందిరం బృందంతో పాటు ఆలపించారు. బాపూజీ స్ఫూర్తి విశ్వవ్యాప్తంగా ప్రజ్వరిల్లుతోందని, తనకు ఈ స్మృతి వనంలో అడుగుపెట్టినప్పుడు నుంచి తెలియని భావోద్వేగం దేశభక్తి రెట్టింపు అవుతోందని మాధవ్ అన్నారు. దేశంలోని ఎక్కడా లేని ఒక చారిత్రక నిర్మాణాన్ని చేపట్టి సమాజానికి అందించిన నిర్వాహకులు దాతలు ప్రజలను సమాజాన్ని కి శిరస్సు వంచి నమస్కరించారు. గాంధీ మందిరం తరఫున నిర్వాహకులు చిరు జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన దూరదర్శన్ తో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు.

## 10 వేల మంది ఆడపడుచులకు చీరలు..

### పవన్ కానుక..

కాకినాడ, ఆగస్టు 20,

శ్రావణమాసం చివరి శుక్రవారం పిఠాపురం పాదగయలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారు.. పదివేల మంది ఆడపడుచులకు చీరలను, పసుపు, కుంకుమ పవన్ కళ్యాణ్ కానుకగా అందజేయనున్నారు..పిఠాపురం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. నియోజకవర్గం కోసం ఆయన చేసే పనులు చూసి అదృష్టం చేసుకున్నారంటూ బాబూ అంటున్నారు పక్కన నియోజకవర్గ ప్రజలు.. ఎందుకంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం అవకాశం కుదిరినప్పుడల్లా ఏదోలా తీర్చేసుకుంటున్నారని మరికొంత మంది చెప్పు కొస్తున్నారు.. ఇప్పుడు మళ్లీ పిఠాపురం నియోజకవర్గం వార్తల్లో నిలుస్తోంది..సాధారణంగా వరలక్ష్మీ వ్రతాలు ఇళ్లల్లోనూ, లేదా ఏదైనా పుణ్యక్షేత్రాల్లోనూ జరుగుతుంటాయి.. ఇంకా అనుకుంటే సామూహిక వ్రతాలు నిర్వహిస్తుంటారు.. అయితే ఈసారి పిఠాపురం నియోజకవర్గంలో జరిగే వరలక్ష్మీ వ్రతాలు చాలా ప్రత్యేకంగా జరుగుతాయంటున్నారు జనసేన నేతలు.. పిఠాపురంలో ఉన్న పాదగయ క్షేత్రంలో వేలాది మంది మహిళలతో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు జనసేన ఎమ్మెల్సీ, మండలి విప్ పి.హరిప్రసాద్ పిఠాపురం వెల్లడించారు.. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని పదివేల మంది ఆడపడుచులకు కానుకగా చీరలు, పసుపు, కుంకుమ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించనున్నట్లు వెల్లడించారు.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చివరి శ్రావణ శుక్రవారం పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ తెలిపారు. వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పంపే పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందించనున్నట్లు చెప్పారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శుక్రవారం నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రత ఏర్పాట్లపై ఆలయ అధికారులు, పోలీసు అధికారులు జనసేన నేతలతో చర్చించారు. వరలక్ష్మీ వ్రత ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పిఠాపురం ఆడపడుచులంటే పవన్ కళ్యాణ్ కి ఎనలేని అభిమానమని శాసన మండలి విప్ హరిప్రసాద్ తెలిపారు. ఏటా జరిగే విధంగానే సంప్రదాయబద్ధంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీర కానుకగా అందించాలని నిర్ణయించామన్నారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభమవు తాయని, మొత్తం 5 బ్యాచులుగా వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభమవుతాయన్నారు. పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఒక్కో బ్యాచ్ కు, ఒక్కో అమ్మవారి పేరు అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేసి, ఎక్కడా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఒక ఆర్డర్ ప్రకారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులకి దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.

## అమాత్య... ఆశలేనా

విజయవాడ, ఆగస్టు 20 ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీలోని పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నారు. మాజీ అధ్యక్షురాలు పురంధీశ్వరి దగ్గర నుంచి అనేక మంది నేతలు తమకు పదవులు దక్కలేదన్న అసహనంతో ఉన్నారు. పార్టీలో కీలకంగా ఉన్న తమకు పదవులు దక్కకపోవడంతో పాటు పార్టీలో పేరు వినిపించని నేతలకే ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తున్నారు. అందులో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఒకరు. సుజనా చౌదరి రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకు పోసగదు. ఆయనకు కేంద్ర రాజకీయాలంటేనే ప్రీతి. అందుకే రెండుసార్లు రాజ్యసభకు అడిగి మరీ ఎంపిక చేయించుకున్నారు. ఒకసారి కేంద్ర మంత్రి పదవిని కూడా చేపట్టారు. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సుజనా చౌదరికి ఎంపీ టిక్కెట్ దక్కలేదు. వాస్తవానికి విజయవాడ పార్లమెంటు టిక్కెట్ ఆశించారు. కానీ పొత్తులో భాగంగా ఆయనకు సీటు దక్కలేదు. తన కొలీగ్ సీఎం రమేష్ కు మాత్రం అనకాపల్లి ఎంపీ సీటు దక్కింది. సుజనా చౌదరి అయిష్టంగానే ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయన తనకు బీజేపీ కోటాలో మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా భావించారు. తాను సీనియర్ నేత కావడంతో పాటు అనేక అంశాల్లో టీడీపీతో తనకున్న సంబంధాలు కూడా మంత్రి పదవిని తెచ్చిపెడతాయని ఆయన ఆశించారు. కానీ కేంద్ర నాయకత్వం ఆలోచన వేరే విధంగా ఆచరణలోకి పెట్టడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సత్యకుమార్ యాదవ్ కు మంత్రి పదవి దీంతో ఆయన పార్టీలో పెద్దగా యాక్టివ్ గా లేరు. సామాజికవర్గం కోణంలో తనకు భవిష్యత్ లోనూ, అంటే ఈ విడతల్లో మంత్రి పదవి చంద్రబాబు నాయుడు కేబినెట్ లో దక్కే అవకాశం లేదని ఆయనకు అర్థమయింది. దీంతో ఆయన తన పశ్చిమ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. సుజనా చౌదరి కేంద్రమంత్రిగా పనిచేసి కేవలం శాసనసభ్యుడిగా మిగిలిపోవడంతో ఆయన అనుచరులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నప్పటికీ విపక్షాలపై విమర్శల విషయంలో ఆయన పెద్దగా ఆసక్తి చూపకపోవడం కారణమిదేనని అంటున్నారు. చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కమ్మ సామాజికవర్గానికి చెందిన మంత్రులు ఉండటంతో మరొకరికి ఛాన్స్ ఇచ్చేందుకు ఇటు టీడీపీ, అటు బీజేపీ ఆసక్తి చూపదన్న అంచనాలతో ఆయన అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

### గణేష్ నవరాత్రుల ఉత్సవాలకు పర్మిషన్ తీసుకోవాలి

#### ఎస్సై అభిలాష్

కోహెడ,గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన జునీశ్రీతిఇజనీతీబిజీశ్రీ.బిబజనీశ్రీతిఇవ.ఇనీల.తిని పోర్టల్ లో ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని కోహెడ ఎస్సై అభిలాష్ ఒక ప్రకటనలో అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని అన్నారు.

# మందు తలకెక్కిందా.. హ్యాంగోవర్ తగ్గాలంటే ఇలా ట్రై చేయండి



హ్యాంగోవర్ అనేది అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే ఒక అసౌకర్యమైన పరిస్థితి. తలనొప్పి, వికారం, అలసట, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు హ్యాంగోవర్‌లో సాధారణం. హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం అయినప్పటికీ, కొన్ని చిట్కాలు దాని తీవ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. హ్యాంగోవర్ అంటే ఏమిటి? మద్యం (ఎథనోల్) ఒక డైయూరెటిక్, అంటే ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది, దీనివల్ల డీహైడ్రేషన్ వస్తుంది. మద్యం జీర్ణమైనప్పుడు, అసిటాల్డిహైడ్ అనే విషపూరిత రసాయనం ఉత్పత్తి అవుతుంది, ఇది హ్యాంగోవర్ లక్షణాలకు ప్రధాన కారణం. "పడకగదిలో సుఖం కావాలంటే .. వేడి పాలల్లో ఇది కలిపి తాగండి.. మీకు తిరుగుండదు." హ్యాంగోవర్ లక్షణాలు: మద్యం ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం , వాంతులు , అలసట , బలహీనత, డీహైడ్రేషన్ (దాహం, నోరు పొడిబారడం), కండరాల నొప్పులు, తల తిరగడం, కాంతి , శబ్దానికి సున్నితత్వం, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. హ్యాంగోవర్ తగ్గించడానికి మార్గాలు: " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం. మద్యం ఎక్కువగా సేవించినట్లయితే కొన్ని చిట్కాలతో హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించుకోవచ్చు. మద్యం సేవించేటప్పుడు , తరువాత పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ డైయూరెటిక్ కాబట్టి, ఇది శరీరం నుండి ద్రవాలను కోల్పోయేలా చేస్తుంది. నీరు, కొబ్బరి నీరు, జ్యూస్‌లు వంటి ద్రవాలను తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. ఎలక్ట్రోలైట్స్ రీప్లేస్ చేయండి: మద్యం సేవించడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, మెగ్నీషియం) స్థాయిలు తగ్గుతాయి. స్పోర్ట్స్ డ్రింక్స్ లేదా ఎలక్ట్రోలైట్ పౌడర్ కలిపిన నీటిని తాగడం వల్ల కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి: మద్యం సేవించిన తరువాత శరీరం కోలుకోవడానికి సమయం పడుతుంది. తగినంత నిద్ర పోవడం చాలా ముఖ్యం. ఒతినెవ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" తేలికపాటి ఆహారం తీసుకోండి: మద్యం సేవించిన తరువాత జీర్ణక్రియ మందగిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు, టోస్ట్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. తలనొప్పికి మందులు: తలనొప్పి తీవ్రంగా ఉంటే ఐబుప్రోఫెన్ లేదా నాప్రోక్సెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు తీసుకోవచ్చు. ఆస్పిరిన్ మరియు పారాసెటమాల్ వంటి మందులను ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. విటమిన్ సి: విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు మద్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం: అల్లం వికారం మరియు వాంతులను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ తాగవచ్చు లేదా అల్లం ముక్కను నమలవచ్చు. తేనె: తేనెలో ఫ్రక్టోజ్ ఉంటుంది, ఇది శరీరం ఆల్కహాల్‌ను వేగంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి దూరంగా ఉండండి: హ్యాంగోవర్‌తో ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ మరియు లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మళ్ళీ మద్యం సేవించవద్దు: "హెయిర్ ఆఫ్ ది డాగ్" అనే పద్ధతిలో హ్యాంగోవర్‌ను తగ్గించడానికి మళ్ళీ మద్యం సేవించడం తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది, కానీ ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. నివారణ మార్గం: హ్యాంగోవర్‌ను నివారించడానికి ఉత్తమ మార్గం మద్యం సేవించక పోవడం లేదా మితంగా సేవించడం మంచిది. ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న పానీయాలను ఎంచుకోండి. నెమ్మదిగా త్రాగండి మరియు మద్యపానాల మీరు తాగే పరిమి తులను తెలుసుకోండి. హ్యాంగోవర్ చాలా అసౌకర్యంగా ఉంటుంది, కానీ సాధారణంగా ఇది ప్రమాదకరం కాదు. అయితే ఈ అనుసరించడం ద్వారా, మీరు హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించ వచ్చు . త్వరగా కోలుకో వచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.


# చికెన్ బోన్స్ తినొచ్చా? తింటే ఏమవుతుంది!



చికెన్ అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ చికెన్ తినేవాళ్ళు చాలా మంది చికెన్ బోన్స్ కూడా తింటూ ఉంటారు. చికెన్ బోన్స్ లో ఉన్న మూలగను బాగా ఇష్టంగా తినే వాళ్ళు ఉంటారు. అయితే చికెన్ బోన్స్ తినొచ్చా .. చికెన్ బోన్స్ తింటే ఏం జరుగుతుంది వంటి అనేక విషయాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ బోన్స్ తినటం మంచిదేనా? చాలామంది చికెన్ బోన్స్ తినడం మంచిది కాదు అని చెబుతారు కానీ చికెన్ బోన్స్ తినడం మంచిది. అయితే బ్రాయిలర్ చికెన్ బోన్స్ మాత్రం తినొద్దు. నాటు కోడి బోన్స్ తినొచ్చు. చికెన్ బోన్ మజ్జలో కొల్లాజన్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్, గ్లైసిన్, గ్లూకోసమైన్ తో సహా అనేక ప్రోత్సాహకసమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనలో వాపులు, నొప్పులు తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యానికి, కీళ్ల పనితీరుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" చికెన్ బోన్స్ లో ఫుల్ పోషకాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే గ్లైసిన్ మరియు కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అంతేకాదు చికెన్ బోన్స్ లో విటమిన్లు ం మరియు ః, విటమిన్లు ః1, ః5 మరియు ః7 కూడా ఉన్నాయి, ఇవి జీవక్రియ మరియు శక్తి మార్పిడికి సహాయపడతాయి. చికెన్ బోన్స్ మూలుగ లో ఖనిజాలు జింక్, ఐరన్, కాల్షియం మరియు సెలీనియం ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలు ఇస్తాయి. బ్రాయిలర్ కోడి బోన్స్ తినటం మంచిది కాదు అయితే బ్రాయిలర్ చికెన్ కు ఇచ్చే ఇంజక్షన్ల కారణంగా వాటి బోన్స్ తినడం మంచిది కాదని చెబుతారు. బ్రాయిలర్ కోళ్లు త్వరగా పెరగడం కోసం వాటికి ఇంజక్షన్లు ఇస్తారు. ఆ ఇంజక్షన్ల ప్రభావం కోళ్ల బోన్స్ పైన ఎక్కువగా ఉంటుంది. ఇవి కోళ్ల ఎముకతో పాటు అందులో ఉండే మూలగ పైన కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే బ్రాయిలర్ కోళ్లకు చెందిన ఎముకలను తింటే అనారోగ్యమని చెబుతున్నారు. 5 5 00:00 / 01:59 నాటు కోడి బోన్స్ తింటే బోలెడు లాభాలు ఇది వివిధ వ్యాధులకు కారణమవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఇలా ఇంజక్షన్లతో పెరిగిన కోళ్ళ ఎముకలు తింటే క్యాన్సర్ మాత్రమే కాదు ఏడు రకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే నాటుకోడికి చెందిన బోన్, బోన్ మారో తినడం మంచిదేనని ఇందులో మంచి పోషకాలు మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కనుక కోడి బోన్స్ తినే విషయంలో ప్రధానంగా ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.

# ఉదయాన్నే అంజీర వాటర్ తాగండి.. అంతులేని ఆరోగ్యం పొందండి.

అంజీర్ పండు, దీనిని అత్తి పండు అని కూడా అంటారు. ఇది ఒక తియ్యటి, రుచికరమైన పండు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సాగు చేస్తున్నారు. అంజీర్ పండులో అనేక పోషకాలు ఉన్నాయి మరియు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాకుండా ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. దీనిని నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల శరీరం అనేక విధాలుగా లాభపడుతుంది. అంజీర్ పోషక విలువలు: అంజీర్‌లో విటమిన్లు (విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ కె), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్), ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" అంజీర్ నీటి ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది . జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ప్రేగు కదలికలు సులభమవుతాయి . కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అంజీర్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది . బరువు నియంత్రణలో ఉంటుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల జీవక్రియ కూడా మెరుగుపడుతుంది, ఇది బరువు




తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: అంజీర్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంజీర్‌లో ఒమేగా 3 , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అంజీర్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది."బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అంజీర్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరం రోగాలతో పోరాడటానికి సిద్ధంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది . వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. అంజీర్ నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎముకలను బలపరుస్తుంది: అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. శక్తిని అందిస్తుంది: అంజీర్ సహజ చక్కెరలకు మంచి మూలం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది . రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ంటలవతీబితిబవఎవనిబి అంజీర్ నీటిని ఎలా తయారు చేయాలి: 2-3 అంజీర్ పండ్లను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడగట్టి తాగండి. నానబెట్టిన అంజీర్ పండ్లను కూడా తినవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జాగ్రత్తలు: అంజీర్ నీరు ఒక ఆరోగ్యకరమైన పానీయం. దీనిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొంతమందికి అంజీర్ వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు అంజీర్ తీసుకోకపోవడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. అధిక మోతాదులో అంజీర్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# పోషకాల గని : ఉదయాన్నే ఈ పొడిని ఒక చెంచా తింటే చాలు.. మీలో సగం రోగాలు మాయం


మునగాకుఅనేది "సూపర్ ఫుడ్"గా గుర్తింపు పొందింది.మునగాకు పొడి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంలో ప్రాధాన్యాన్ని పొందినది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇది రోజువారీ జీవనశైలిలో కీలకమైన భాగంగా మారింది. ప్రతిరోజూ ఒక చెంచా మునగాకు పొడిని ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. 1. పుష్కల పోషకాలు మునగాకు పొడిలో ప్రోటీన్లు, విటమిన్ ం, అ, ఇ, కె, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ అ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాల్షియం ఎముకల బలానికి అవసరం. ఐరన్ రక్తహీనతను తగ్గించి, శరీరానికి శక్తినిస్తుంది. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 2. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట వేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు మునగాకు పొడిలో ఉన్న విటమిన్ అ , ఇతర జీవక్రియ పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇది నిత్యజీవితంలో వస్తువుల కష్మలాలకు మరియు వైరస్‌లకు వ్యతిరేకంగా శరీరాన్ని రక్షిస్తుంది. వైరల్ జ్వరం, తక్కువ రక్తపోటు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. రక్తపుటల నియంత్రణ మునగాకు పొడిని రోజూ తీసుకోవడం ద్వారా రక్తపోటు సరిగా ఉండేలా చేయవచ్చు. ఇందులో పొటాషియం , మ్యాగ్నీషియం అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల మరింత ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" ఖనీలివతీవట ఃఎ 5. జీర్ణక్రియకు సహాయం మునగాకు పొడిలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, అపచయం, మరియు జీర్ణక్రియ సమస్యలు ఉండే వారికి ఇది ఎంతో ఉపశమనం ఇస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం ఉన్నవారికి మునగాకు పొడి ఒక అద్భుతమైన సహాయకారి. ఇందులో ఇసోథియోసైనేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. 7. చర్మం, జుట్టు ఆరోగ్యం మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ మరియు సప్లిమెంట్లు చర్మం మరియు జుట్టుకు తేజస్సును అందిస్తాయి. చర్మం మీద గుల్లలు, మచ్చలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయొచ్చో తెలుసా?" 8. కీళ్ల నొప్పుల నివారణ మునగాకు పొడి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. 9. దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణ మునగాకు పొడిలో ఉన్న ప్రోటీన్లు మరియు ఖనిజాలు కణజాలాల పునరుద్ధరణకు తోడ్పడతాయి. ఇది గాయాలు త్వరగా నయం కావడంలో సహాయపడుతుంది. 10. శరీర డిటాక్సిఫికేషన్ మునగాకు పొడి శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇది కాలేయం మరియు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఎలా తీసుకోవాలి? ప్రతిరోజూ ఉదయాన్నే తేలికపాటి గోరు వెచ్చని నీటిలో ఒక చెంచా మునగాకు పొడిని కలిపి తాగడం మంచిది. దీనిని ద్రాక్షరసం, పాలు, లేదా స్మూతీల్లో కలుపుకోవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి జాగ్రత్తలు మునగాకు పొడిని రోజువారీ జీవితంలో చేర్చడం ద్వారా మీ ఆరోగ్యం బలంగా, సమతౌల్యంగా ఉంటుంది. ఇది ప్రకృతి నిపుణుల ఆహారంగా మారిన ఒక అద్భుతమైన నాచురల్ టానిక్. అయితే ఎక్కువగా తీసుకోవడం శరీరానికి ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. గర్భిణీ స్త్రీలు, వైద్యుల సూచనతో మాత్రమే తీసుకోవాలి.






# రామాయణం లో ఆ పాత్రకు లెజెండ్ వాయిస్!

ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా బాలీవుడ్ నుంచి 'రామాయణం' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో రాముడి పాత్రలో రణబీర కపూర్, సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తున్నారు. ఇంకా రామాయణంలో ప్రధాన పాత్రలు అంతే ఆసక్తికరం. బాలీవుడ్ స్టార్ నటులంతా ప్రాజెక్ట్ లో భాగమయ్యారు. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం రెండవ భాగం చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. దీంతో పాటు మొదటి పార్ట్ కి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు అంతే వేగంగా జరుగుతున్నాయి. రెండవ భాగం షూట్ తో సంబంధం లేకుండా మరో టీమ్ నిర్మాణానంతర పనుల్లో బిజీగా ఉంది. ఈనే పథ్యంలో తాజాగా సినిమా గురించి ఓ ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. ఇందులో జటాయువు పాత్రకు అమితాబచ్చన్ గాత్ర దానం చేస్తున్నట్లు తెలిసింది. ఆ పాత్రకు అమితాబ్ గొంతులో ఉన్న గంభీరత బాగా సెట్ అవుతుందని భావించి నితీష్ ఆయన్ని రిక్వెస్ట్ చేయగా? అమితాబ్ కూడా సాను కూలంగా స్పందించారుట. ఇంకా ఎస్ అని చెప్పలేదు గానీ ఇరువురి మధ్య చర్చలు జరుగుతున్నట్లు వార్తలొస్తున్నాయి. రామాయ ణంలో 'జటాయువు' ఒక ముఖ్యమైన పాత్ర. జాటాయువు అంటే ఓ పక్షి. రావణుడితో పోరాడి సీతను కాపాడటా నకి ప్రయత్నించిన ఓ వీరుడు. కానీ చివరకు అదే



రావణుడి చేతిలో వధించబడతాడు. మరణించే ముందు శ్రీరాముడికి సీత జాడను తెలియజేస్తాడు. రామాయణంలో జటాయువు ఓ గ్రద్ద రూపంలో ఉంటుంది. ఈనేపథ్యంలో ఆ గ్రద్ద పాత్రకే అమితాబ్ డబ్బింగ్ చెప్పే అవకాశం ఉంది. ఇలాంటి గొప్ప పాత్రలకు గాత్ర దానం చేసే అవకాశం రావడం అన్నది చాలా అరుదైన విషయం. మరి ఈ అవకాశాన్ని అమితాబ్ వినియోగించుకుంటారా? లేదా? అన్నది చూడాలి.

# మొన్న మెగా157, ఇప్పుడు ఫౌజి.. దేన్నీ వదలడం లేదుగా!



టెక్నాలజీ విపరతంగా పెరిగిపోవడంతో సినిమా మేకర్స్ కు లీకుల బెడద బాగా ఎక్కువైపోయింది. షూటింగ్ స్పాట్ నుంచి ఎవరొకరు తమ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడం, క్రేజ్ ఎక్కువున్న సినిమాలవడంతో ఆ ఫోటోలు వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అవడం బాగా ఎక్కువగా జరుగుతోంది. మేకర్స్ ఈ లీకుల విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాటిని మాత్రం అరికట్టలేకపోతున్నారు. ఈ లీకుల వల్ల సినిమాపై ఉన్న ఆసక్తి తగ్గిపోతుందని మేకర్స్ కంగారు పడతున్నారు. ఒకప్పటితో పోలిస్తే నిర్మాణ సంస్థలు కూడా బాగా అప్డేట్ అయ్యాయి. అందుకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తమ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తున్నాయి. అయినప్పటికీ ఈ లీకుల బెడద మాత్రం తగ్గడం లేదు. మెగా157 నుంచి ఓ వీడియో లీక్ మొన్నటికి మొన్న అనిల్ రావిపూడి, మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన ఓ వీడియో లీకై సోషల్ మీడియాలో వైరల్ అవగా, ఆ ఇష్యూపై మేకర్స్ స్పందిస్తూ ఇలాంటి లీకులకు పాల్పడినా, వాటిని షేర్ చేసినా కాపీ రైట్స్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఇప్పుడలాంటి సమస్యే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాకొచ్చింది. ఫౌజి నుంచి ఫోటో లీక్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజి సినిమా సెట్స్ నుంచి ఓ ఫోటో లీకవగా, ఆ ఫోటోలో ప్రభాస్ వింటేజ్ లుక్ లో కనిపించారు. దీంతో క్షణాల్లో ఆ ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఈ విషయంపై నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ లీకైన ఫోటో షేర్ చేస్తున్న వారికి, లీకులు చేసే వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఆడియన్స్ కు అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్ ను ఇవ్వడానికి మేం శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని, సెట్స్ నుంచి ఇలాంటి లీకులు టీమ్ యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని, లీక్ ఫోటోలు షేర్ చేసిన సోషల్ మీడియా అకౌంట్లను తొలగించడమే కాకుండా సైబర్ నేరం కింద పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదేమైనా చిత్ర మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా ఈ లీకులు మాత్రం ఆగకుండా వారిని తెగ ఇబ్బంది పెట్టేస్తున్నాయి. ఇక ఫౌజి సినిమా విషయానికొస్తే పీరియాడికల్ వార్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ బిటీష్ ఆర్మీ సైనికుడిగా కనిపిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్ కు జోడీగా ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్నారు.

# నిశ్శబ్దంగా ఓటీటీలోకి వచ్చేసిన హరిహర వీరమల్లు.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ కి డీసీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మరింత బిజీగా మారిపోయారు. కానీ అభిమానులను అలరించడానికి ముందే ఒప్పుకున్న మూడు సినిమాలను వేగంగా పూర్తి చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే జ్యోతి కృష్ణ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' సినిమాను జూలై 24న విడుదల చేశారు. కానీ ఇప్పటివరకు ఈ సినిమా ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయంపై అధికారిక పోస్టర్ మాత్రం మేకర్స్ రివీల్ చేయలేదు. శ్రీ మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏ.ఎం.రత్నం భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా సత్యరాజ్ , బాబి డియోల్ తో పాటు మరికొంతమంది కీలక పాత్రలు పోషించారు. 4వారాలకే ఓటీటీలోకి వచ్చేసిన హరిహర వీరమల్లు.. సాధారణంగా థియేటర్లలోకి వచ్చిన ప్రతి సినిమా.. విడుదల తర్వాత ఫలితాన్ని బట్టి.. థియేటర్లలో విడుదలైన 6 వారాలు లేదా 8 వారాల తర్వాత ఓటీటీలోకి వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హరిహర వీరమల్లు కూడా సైలెంట్ గా ఓటీటీలోకి వచ్చేసి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా థియేటర్లలో విడుదలైన 4 వారాలకే ఓటీటీలోకి రావడంతో ఓటీటీ ప్రియులు మాత్రం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇది ఏ ఓటీటీ ప్లాట్ఫారం వేదికగా అందుబాటులోకి వచ్చింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. - ఈ వారం ఓటీటీ రిలీజులివే.. అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి.. ఆగస్టు 20వ తేదీ నుండి ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'హరిహర వీరమల్లు: పార్ట్1 స్వోర్డ్



వర్సెస్ స్పిరిట్' స్ట్రీమింగ్ కి వచ్చేసింది. తెలుగు, తమిళ్, మలయాళం, హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది..ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా దాదాపు 15 నిమిషాల తక్కువ నిడివితో ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం 2గంటల 33నిమిషాల నిడివితో మాత్రమే స్ట్రీమింగ్ అవుతోంది. మొదటి రోజు థియేటర్లలో సినిమా చూసిన వారు ఇప్పుడు ఓటీటీలో సినిమా చూస్తే మాత్రం తేడాలను ఈజీగా కనిపెట్టవచ్చు అని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా ఓటీటీ వెర్షన్లో చాలా మార్పులు జరిగాయని, హార్స్ రైడింగ్ సీన్స్, పవన్ కళ్యాణ్ విల్లు పట్టిన సన్నివేశాలతో పాటు ఇంటర్వెల్ తర్వాత వచ్చే వీఎఫ్ఎక్స్ పై కూడా విమర్శలు రావడంతో వాటిని ఇంకాస్త మెరుగుపరచినట్లు సమాచారం. మరి ఓటీటీలో ఈ సినిమా ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.







# దసరాకి పోస్టర్ ప్లానింగ్..?

29 సినిమా మొదలై ఎనిమిది నెలలు అవుతున్నా కూడా ఈ సినిమాకు సంబంధించిన ఒక్క అప్డేట్ కూడా ఇవ్వలేదు. సినిమా మొదలైందన్న విషయం తెలిసినా సరే రాజమౌళి అనుకున్నప్పుడు మాత్రమే సినిమా అప్డేట్స్ వస్తాయి కాబట్టి సూపర్ స్టార్ ఫ్యాన్స్ కూడా సైలెంట్ అయ్యారు. ముఖ్యంగా మహేష్ బర్త్ డే రోజు కూడా ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. ఐతే ఫ్యాన్స్ బాధను అర్థం చేసుకున్న జక్కన్న నవంబర్ లో ూాఓః 29 సినిమా అప్డేట్ వస్తుందని చెప్పారు. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ కి నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ పక్కా అని హామీ ఇచ్చాడు.నవంబర్ దాకా వెయిటింగ్..ఐతే నవంబర్ దాకా ఫ్యాన్స్ ని వెయిట్ చేయించాలని రాజమౌళి అనుకున్నా కూడా దసరాకి ఒక పోస్టర్ అయినా వదలాలనే ప్లాన్ లో ఉన్నారట. ఎందుకంటే సినిమా స్టార్ట్ అయ్యాక కూడా ఇంకా పోస్టర్ కూడా వదలకపోతే ఫ్యాన్స్ డిజప్పాయింట్ అయ్యే ఛాన్స్ ఉంది. రాజమౌళి సినిమా విషయంలో అప్డేట్స్, ప్రమోషన్స్ అన్నీ కూడా ఆయన ప్లానింగ్ ప్రకారమే ఉంటాయి. ఏదో ఒక పోస్టర్ వదులుదాం అనే ఆలోచన ఆయనకు ఉండదు.అందుకే రాజమౌళి మహేష్ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తోనే అప్డేట్ ఇవ్వాలని చూస్తున్నాడు. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా నవంబర్ లోనే టీజర్ ఇవ్వాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు ప్లాన్ మార్చి దసరా పండగకి ఒక పోస్టర్ ని వదలాలని అనుకుంటున్నారట. దీనికి సంబందిచిన న్యూస్ ఫిల్మ్ నగర్ సర్కిల్ లో డిస్కషన్ జరుగుతుంది. రాజమౌళి మహేష్ కాంబోలో గ్లోబల్ ట్రొట్టెన్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా వస్తుంది.ూాఓః29 స్పెషల్ ట్రీట్..సినిమాలో మహేష్ కు జతగా ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఈ సినిమాలో భాగం అవుతున్నాడు. అకాడమి విన్నర్ ఎం.ఎం కీరవాణి ఈ సినిమాకు అదిరిపోయే మ్యూజిక్ ఇస్తున్నారట. తప్పకుండా ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ కి ఈ సినిమా ఒక స్పెషల్ ట్రీట్ ఇస్తుందని చెబుతున్నారు. 2027 లో ఈ సినిమాను రిలీజ్ చేయాలని చూస్తున్నారట మేకర్స్. శ్రీ దుర్గ ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ ూాఓః29 సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.

ఆర్ఆర్ఆర్ తో కేవలం ఒక సాంగ్ కి మాత్రమే ఆస్కార్ వచ్చింది. ఐతే మహేష్ సినిమాతో సినిమాతో పాటుగా బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ ఇలా అన్ని విభాగాల్లో ఆస్కార్ టార్గెట్ పెట్టాడు రాజమౌళి. మరి రాజమౌళి అనుకున్నట్టుగా అది సాధ్యమవుతుందా లేదా అన్నది చూడాలి.



స్త్రీ శక్తి పథకం ఎప్పుడెప్పుడా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూసారు

సినిమా సక్సెస్ మీట్ లాగా స్త్రీ శక్తి సక్సెస్ మీట్ పెట్టడం సంతోషం

సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో ఒకదాన్ని మించి ఒకటి ఇస్తున్నాం

ఎక్కువమంది లబ్దిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి

స్త్రీ శక్తి పథకం విజయవంతం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ, ఆగస్టు 20: (విజయసారథి)స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మీడియాతో మాట్లాడారు."స్త్రీ శక్తి పథకం ఎప్పుడొస్తుందా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూశాయి. ఇప్పుడు సినిమా సక్సెస్ మీట్ లాగా, స్త్రీ శక్తి సక్సెస్ మీట్ నిర్వహించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన అన్నారు.మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకదాన్ని మించి ఒకటి ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి అని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.ఎలాంటి సమస్యలు లేకుండా అమలు స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఆరవ రోజుకే సుమారు 65 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సుమారు ?25 కోట్లు ఖర్చయిందని, ఆ మొత్తం మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని వివరించారు.ఘాట్ రోడ్ల విషయంలో మొదట్లో వచ్చిన కొన్ని విమర్శలను గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. ప్రతిపక్షాల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు కూడా స్త్రీ శక్తి పథకం అమలును కొనియాడటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని తెలిపారు.భవిష్యత్ ప్రణాళికలు త్వరలోనే 750 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు రానున్నాయని, రాబోయే 4 ఏళ్లలో 2500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. వచ్చే 2 ఏళ్లలో పల్లె వెలుగు బస్సులలో కూడా ఏసీ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు.తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని ఘాట్ రోడ్లలో మహిళలకు

# స్త్రీ శక్తి పథకం భారం కాదు, బాధ్యత




ఉచిత ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఎరాష్ట్ర బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు. మహిళలకు ప్రత్యేక గుర్తింపు కండక్టర్ల కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పురుషులు ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలకు ప్రత్యేక గుర్తింపు కోసం స్మార్ట్ కార్డ్ జారీ చేసే ఆలోచన ఉందని మంత్రి ప్రకటించారు.పెట్టుబడులపై స్పష్టత పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించడంలో భాగంగా మాత్రమే భూములను కేటాయిస్తున్నామని, ఆ భూములు పూర్తిగా ఏపీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నవే అని స్పష్టం చేశారు.మా పూర్వజన్మ సుకృతం. ఈ పథకం అమలు చేయగలగడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం. స్త్రీ శక్తి భారం కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. మహిళల ఆశీస్సుల వలననే చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అయ్యారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణం" అని అన్నారు.ఈ సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎండీ ద్వారక తిరుమల రావు, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, విజయవాడ జోనల్ చైర్పర్సన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి హుండీల ఆదాయం ఎంతో తెలుసా?



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు చేపట్టారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు లెక్కించినట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. ఆగస్టు నెలకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.3,35,31,756ల ఆదాయం వచ్చినట్లు వివరించారు. 74 గ్రాముల బంగారం, 1,440 గ్రాముల వెండిని భక్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని బ్యాంకులలో జమ చేశామన్నారు.

# పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు పనిచేయాలి

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్

నిర్వహించిన మంత్రి టి.జి భరత్



కర్నూలు(విజయసారథి):రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా క్షేత్ర స్థాయిలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, క్రిష్ణ, ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు.

# కిర్లంపూడి లోఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ




కాకినాడ(విజయసారథి)కాకినాడ జిల్లా మండల కేంద్రంకిర్లంపూడిలోని ఆటో డ్రైవర్లు స్థానిక ఏనుగు వీధి సెంటర్లో మానవహారంగా నిలబడి ఆటో కార్మికుల యొక్క కుటుంబాల పోషణకు ఇబ్బందికరంగా ఉందని ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికుల యొక్క జీవితాల మీద దెబ్బ కొట్టి మా యొక్క అభిప్రాయాలను అర్థం చేసుకోకుండా మా పిల్లల చదువులు నిమిత్తము అలాగే కుటుంబ పోషణ నిమిత్తము ఏ ఉద్యోగం లేక నిరుద్యోగం జీవిస్తున్న మాకు కొంత డబ్బు కట్టి ఆటోలు ఫైనాన్స్ ద్వారా కొనుక్కుని జీవితాలను గడుపుతున్నామని ఈరోజు ఆటో ద్వారా అనేకమంది అనేక వేలమంది కుటుంబ లు సజావుగా జరుగుతున్న క్రమంలో స్త్రీ శక్తి పథకం పెట్టి మా ఆటో కార్మికులకు అన్యాయం చేసినటువంటి ప్రభుత్వంతప్పుడు ఆలోచనలతో మాకు అన్యాయం చేసిందన్నారు .చేనేత కార్మికులకు అలాగే మత్స్యకారులకు అన్ని రంగాల వారిని కూడా పిలిపించి వారితో మాట్లాడి నిర్ణయం తీసుకున్నటువంటి ప్రభుత్వంఈరోజున ఆటో కార్మికులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడు నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదని రాష్ట్ర కార్మికులు అందరూ కూడా మనోవేదనతో బాధ వెల్లుబుచ్చుతున్నార నీ తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా ఆటో కార్మికుల యొక్క కడుపు బాధలను అర్థం చేసుకొని మాకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంఆటో డ్రైవర్లు కూడా నినాదాలతో మెయిన్ రోడ్ నుండి మానవారంగా ఏర్పడి తమ గోడు ఎనీ సమస్య పరిధించాలని తెలిపారు. అక్కడనుండి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరకు ర్యాలీగా వచ్చి డిప్యూటీ ఎమ్మార్వో కివినత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గణపతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మద్రా చిట్టిబాబు, బర్రె సింహాచలం, ఆదారి కుమార్, బంగారు వెంకటరమణ, ఆదారి కుమార్, మల్ల శ్రీను, సూరిశెట్టి చిన్న, ముర పెద్ద వీర్రాజు, కొవ్వుల నాగభూషణం తదితర ఆటో డ్రైవర్ పాల్గొన్నారు.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

మెదటిపేజీ తరువాయి...

సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రిక్రల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రిక్రల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# యూరియా ఇవ్వకపోతే తీవ్ర ఉద్యమమే.. తేల్చి చెప్పిన హరీష్ రావు

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అధ:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండిందికేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు.రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు,

# లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరాయి. అలాంటి వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ? 2025'ను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు.ఈ - స్పోర్ట్స్‌కి



అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం ? బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటుపడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



భారత ఉప రాష్ట్రపతి ఎన్నికపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ పార్టీ.ండి కూటమి అభ్యర్థిని రేవంత్ రెడ్డి పెడితే కచ్చితంగా వ్యతిరేకిస్తాం. రేవంత్‌కు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే.. బీసీ అభ్యర్థిని ఎందుకు పోటీలో పెట్టలేదు?. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరకి మద్దతు ఇవ్వాలో పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మద్దతు కోసం ఇప్పటివరకు మమల్ని ఏ కూటమి సంప్రదించలేదు. ఎన్డీఏ, ఇండి ఏ కూటమిలోనూ బీఆర్ఎస్ భాగస్వామి కాదు.మద్దతు కోసం మాకు ఢిల్లీ నుంచి ఎలాంటి ఒత్తిడి లేదు. మా బాస్ తెలంగాణ ప్రజలే.

# మిస్ ఫైర్ అవుతున్న మర్వాడి గో బ్యాక్...

హైదరాబాద్, ఆగస్టు 20,ఒకప్పుడు ఉద్యమాలు ప్రజల చైతన్యంతో జరిగేవి. ప్రజలు మూకుమ్మడిగా వీధుల్లోకి వచ్చేవారు. నినాదాలు చేసే వారు. నిరసనలు చేపట్టేవారు. తమ సమస్యను పరిష్కరించుకునేవారు. ఇలాంటి ఉద్యమాలే ప్రపంచ చరిత్ర గతిని.. భారతదేశ గతిని మార్చేశాయి.నేటి కాలంలో ఉద్యమాలు మొత్తం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నాయి. అంతటి అమెరికాలో కూడా ఇటీవల కాలంలో ట్రంప్ వ్యతిరేక ఉద్యమాలు సోషల్ మీడియా వేదిక ద్వారానే పుట్టడం విశేషం. ఇవి మాత్రమే కాదు చాలా ఉద్యమాలు సోషల్ మీడియా వేదికగానే జరుగుతున్నాయి.. ఈ ఉద్యమాలు సహించని వారు టూల్ కిట్ అంటూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ.. ఉద్యమాలు చేసే వారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా రకరకాల రూపాలలో ఉద్యమాలు చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు.ప్రస్తుతం తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం జరుగుతోంది. ఏకంగా అమనగల్లు అనే ప్రాంతంలో బంద్ కు పిలుపు కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడంతో ఈ బంద్ ఆగిపోయింది.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**సర్వే కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు**

**జాయింట్ ఎల్పీఎం లను త్వరితగతిన పరిష్కరించాలి**

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు జాప్యం లేకుండా ప్రయోజనాలు కల్పించాలి**

**ఇళ్ళ పట్టాలకు భూమిని గుర్తించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు(విజయసారథి)అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లతో పలు రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు.ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.అలాగే ఐవీఆర్ఎస్ లో కూడా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు.ఇప్పటికే 4,5 సార్లు చెప్పాము, ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు, పరిష్కారం సంతృప్తిగా ఉందా, ఎండార్స్మెంట్ ఇస్తున్నారా లాంటి అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారన్నారు. ఆర్డీఓ, కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ ల కార్యాలయాల పై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు.ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆడిట్ చేసే సమయంలో ఎండార్స్మెంట్ ఇవ్వకుండా అర్జీలను క్లోజ్ చేసినట్లు గమనిస్తే, వారిపై నివేదిక పంపాలని, తదనుగుణంగా మండలాల్లో సోమవారం రోజున నిర్వహించే గ్రీవెన్స్ లో యావరేజ్ గా 2, 3 అర్జీలు వస్తాయని, వాటిని ఆన్లైన్ లో రిజిస్టర్ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకుండా ఉంటే ఎలా అని కలెక్టర్ తహసిల్దార్ లను ప్రశ్నించారు.వచ్చే వారం నుండి ఐ వి ఆర్ ఎస్ లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ వేయించాలన్నారు.అలాగే పత్రికా ప్రకటన ద్వారా కూడా తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా అర్జీలకు ఏ విధంగా ఎండార్స్మెంట్ లు ఇచ్చారు పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోజు అర్జీలకు సంబంధించిన పిటిషన్ దారులను కూడా పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఆర్ అప్పీల్ లకు సంబంధించి గత రెండు నెలలో ఎన్ని అప్పీల్ లు పరిష్కరించారని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆరా తీశారు. కేవలం 4, 5 కేసులు పరిష్కరిస్తే సరిపోదని, ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించుకుని, ఆర్ఓఆర్ హియరింగ్ కేసులు పరిష్కరించాలని నెలకు కనీసం 20 కేసులు పరిష్కరించకపోతే సంబంధిత అర్జీలు పిజిఆర్ఎస్ లో వస్తూనే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ మెమో లు, జీఓ లు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్ లు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కోడుమూరు, మంత్రాలయం, పెద్ద కడుబూరు, సి.బెళగల్ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు.10 మందిని కలిపి ఒక టీం గా ఏర్పాటు చేసి ఫైల్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.జాయింట్ ఎల్పీఎం కు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అంశం పై సిసిఎల్ఏ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు.ఈ ప్రక్రియ ను డ్రైవ్ మోడ్ లో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత, పట్టా భూమి ఎంత, జెన్యూన్ గా ఎన్ని చేయాలి, వాటికి అప్లికేషన్స్ తీసుకున్నారా అన్న విషయాలపై కలెక్టర్ సమీక్షించారు.చేయాల్సిన కేసులకు సంబంధించి వీఆర్వో, విలేజ్ సర్వేయర్లతో ద్వారా దరఖాస్తులను పెట్టించాలని కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరిలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఇనాం నుండి పట్టాకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ను జాగ్రత్తగా చదివి, జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చే ముందు ప్రతి ఎంట్రీ చెక్ చేసుకున్న తర్వాతే పాస్ బుక్ లను ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ఎంట్రీ లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి హత్య అత్యాచారం లాంటి కేసుల్లో ఉద్యోగం తో పాటు, పెన్షన్, భూమి, ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఉద్యోగాలు ఇచ్చామని, పెన్షన్లు,ఇంటి స్థలం, భూమి ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ తహసీల్దార్లు ప్రశ్నించారు.ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలని, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేస్తే బాధితులకు నష్టం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఇందుకు సంబంధించి రెండు రోజులోపు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే బాధితులకు ఉద్యోగం ఇచ్చిన తర్వాత కాస్ట్ వెరిఫికేషన్ అంశంలో కూడా జాప్యం చేయకూడదని, కొన్ని శాఖల్లో కాస్ట్ వెరిఫికేషన్ పూర్తి ఐతే తప్ప ఉద్యోగం లో చేర్చుకోరని కలెక్టర్ తెలిపారు.కాబట్టి వెంటనే కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.22 ఏ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు..హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి పట్టాల కొరకు ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఆయా గ్రామాల్లోభూమిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉన్న లే ఔట్ లలో ఖాళీగా ఉంటే సరిపోతుందా పరిశీలించాలన్నారు.. అదనంగా కావలసి వస్తే ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని, లేకపోతే ల్యాండ్ ఎక్విజిషన్ కు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను అర్హత కూడా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో దరఖాస్తు అర్హత ఉండీ, దరఖాస్తు చేసుకొని వారికి ఆన్లైన్లో దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు.రెగ్యులరైజేషన్ స్కీం కింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇవి పెండింగ్లో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డిఓ లను ఆదేశించారు.పలు ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ల్యాండ్ అలియనేషన్ పెండింగ్ లేకుండా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.భూ సేకరణలో అలసత్వం వహించకూడదన్నారు. అదే విధంగా కోర్టు కేసులలో నిర్లక్ష్యం వహించకూడదని, వెంటనే స్పందించి కౌంటర్ లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కి బదులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందన్నారు.బదిలీలు జరిగిన నేపథ్యంలో అన్ని చోట్ల బిఎల్ఓ లను నియమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్వో, ఏ ఈఆర్ ఓ లను ఆదేశించారు.అలాగే బి ఎల్ వో ల నియామక వివరాలను ఈఆర్ఓ నెట్లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1200 మంది కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ ను త్వరితగతిన డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేలంక గ్రామంలోఉద్యాన వన పంటల నుపరిశీలించిన అధికారులు



కాకినాడ(విజయసారథి): కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న బెండ తోటలను ఏలేశ్వరం ఉద్యాన అధికారిణి కె. దివ్యశ్రీ, గ్రామ వ్యవసాయ సహాయకులు సూర్య వర్మ పరిశీలించటం జరిగింది. కూరగాయల పంట నష్టం సుమారు 10 ఎకరాలు గా ప్రాథమిక అంచనా వేయటం జరిగింది.నీరు పోయే వీలుంటే పొలంలో నీరు లేకుండా చేసుకుని 19:19;19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలని తెలిపారు. తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.అక్షింతల పురుగు ,చిత్త పురుగుల నివారణకు క్లోరిఫైరిపాస్ 2 మి.లి లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు వివరించారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం

**మంగళగిరి వద్ద రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (ఆర్టిఐహెచ్) ను, ఐదు ప్రాంతాల్లో ఆర్టిఐహెచ్ స్పోక్ లను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగింది**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం(విజయసారథి):అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (ఆర్టిఐహెచ్) లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, తదితరులు పాల్గొన్నారు.అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ ఆర్టిఐహెచ్ కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్ఫూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని,ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జున్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, ఏ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

**కందుకూరు ఎంఐజీ లేఔట్ లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్**

**40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత**

**పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు**



అనంతపురం(విజయసారథి):అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు – రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్శియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు. పండమేరు వాగుకు కొత్త హంగులు– రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018–19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమేరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్ గా మారుతుందన్నారు.

## ఏపీఎస్పిసిఎల్ సోలార్ కు కేటాయించిన భూములను పరిశీలించిన జేసి విష్ణు చరణ్



గడివేముల(విజయసారథి):గడివేముల మండలం గని గ్రామం నందు గతములో సర్వే నెం. 748ఏ లో 599.60 ఎకరాల భూమి ఏపీ ఎస్పీసీఎల్ సోలార్ వారికి కేటాయించడం జరిగింది. ఈ భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటాయించిన భూముల మ్యాపులను, వాటి సరిహద్దులను పరిశీలించారు. సోలార్ కు కేటాయించిన భూమికి సంబంధించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వి. ఆర్.ఓ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com